RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 14 ఏప్రిల్ 2025

quicktodaynews.com



### రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్

## అంబేద్కర్ విగ్రహాల శుద్ధికరణ



**నాచారం, ఏప్రిల్ 13 (క్విట్ టుడే న్యూస్):**

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని, రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపుమేరకు అంబేద్కర్ జయంతి వేడుకల ఉత్సవ కమిటీ కన్వీనర్ రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షులు నవీన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, రమేష్, నవీన్ రెడ్డి, అభిషేక్ గౌడ్, సాయి గౌడ్, రాఘవేంద్ర రెడ్డి, అమర్ నాథ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, బాలు, కౌశిక్, సురేందర్, శేఖర్ గుప్తా, శ్రీ మూర్తి నాగరాజు, యోగేష్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సాహం

### తొర్రూర్ మున్సిపాలిటీ పదకొండవ వార్డు లో సన్నాహక సమావేశ నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు




**తొర్రూర్ ఏప్రిల్ 13(క్విక్ టుడే న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు జనసమీకరణ నాయకులను,కార్యకర్తలను,యూత్ నాయకులను తరలించేందుకు తొర్రూర్ మున్సిపాలిటీ పదకొండవ వార్డులో ఆదివారం సన్నాహక సమావేశ నిర్వహించారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు పార్టీకి నియోజకవర్గంలో పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సైనికుల్లా పనిచెయ్యాలి.ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేయ్యాలి.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలను తెలిపి బీఆర్ఎస్‌ను బలోపేతం చెయ్యాలి.వరంగల్ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి.. అందరి సహకారంతో రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామినీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్,మాజీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాజీ వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి-నాగరాజు,ధరవాత్ జైసింగ్,పేర్ల జంపా, మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య సద్గుణమ్మ, వార్డు అధ్యక్షులు రెడ్డబోయిన మహేష్,యూత్ అధ్యక్షులు చి%శీ%తల రాజు,వార్డు కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు...

### శ్రీ లక్ష్మీ నరసింహా

## స్వామి వారి ప్రత్యేక పూజలు




**శివ్వంపేట ఏప్రిల్ 13 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మాస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు

# బీసీల ఆరాధ్య దైవం బీపీ మండల్

### - బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 (క్విక్ టుడే న్యూస్)**

నల్గొండలో బీపీ మండల్ 43వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీలా ఆరాధ్య దైవం, బీసీల కోసం దేశమంతా పర్యటించి బీసీల సామాజిక ఆర్థిక పరిస్థితులను గుర్తించి మండల కమిషన్ ద్వారా 27 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టి మహనీయుడు బీపీ మండల్ అని ఆయన అన్నారు, నిత్యం బీసీల కోసం కృషిచేసిన గొప్ప మహనీయుడు బీపీ మండల్ బీసీలందరూ బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. వెనుకబడిన తరగతులు విద్యా, ఉద్యోగం, రాజకీయ సామాజిక రంగాల్లో ముందుండాలని, ఆనాడు ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాల వెంకన్న యాదవ్, అశోక్ యాదవ్, ఉపేందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### అఖిల భారత కిసాన్ 30వ

# జాతీయ మహాసభలను విజయవంతం

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 (క్విక్ టుడే న్యూస్)**

ప్రియమైన సోదరీ, సోదరులారా..!

అఖిల భారత కిసాన్ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగ పట్టణంలో 2025 ఏప్రిల్ 15,16, 17వ తేదీలలో జరుగుతున్నాయి. అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడింది. నాటి నుంచి నేటి వరకు రైతాంగం ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా ఉద్యమిస్తూ పోరాడుతున్న అతి పెద్ద రైతు సంస్థ అఖిల భారత కిసాన్ సభ, దేశ స్వాతంత్ర్య సాధన కు, తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, రైతాంగ ఉద్యమంలో ఇతర అనేక రాష్ట్రాలలో రైతాంగ సమస్యలపై జరిగిన ఉద్యమాలలో, పోరాటాలలో రైతులకు నాయకత్వం వహించింది అఖిల భారత కిసాన్ సభ, దున్నేవాడికే భూమి కావాలని, రక్షిత కౌలు దారుల చట్టం కోసం పోరాడి సాధించింది. భూ సంస్కరణలు, భూ సేకరణ 2013 చట్టం, ఆహార భద్రత చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంటలకు మద్దతు ధరలు సాధించటంలో జరిగిన పోరాటాలలో అగ్రగామి పాత్రను అఖిలభారత కిసాన్ సభ నిర్వర్తించింది. ఇటీవల బీజేపీ నేతృత్వం వహిస్తున్న ఎన్డీఏ పాలకులు తెచ్చిన మూడు రైతు వ్యతిరేక కేంద్ర చట్టాలను రద్దు చేయాలని, సాగిన చారిత్రాత్మక ఉద్యమంలో అఖిల భారత కిసాన్ సభ కీలకమైన పాత్రను నిర్వర్తించింది. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కావాలని, రుణమాఫీ చట్టం చేయాలని, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని, తదితర డిమాండ్ల పై దేశవ్యాపితంగా అన్ని రాష్ట్రాలలో రైతులను సమీకరించుకొని పోరాడుతుంది. కౌలు రైతులు, మహిళ రైతులు, పాల రైతులు, పంటల వారీగా రైతులను ఏకం చేసి, సంఘటితం చేసి, రైతుల హక్కుల పరిరక్షణకు దేశ ప్రజల ఆహార భద్రతకు నిరంతరంగా పోరాడుతున్న అఖిల భారత కిసాన్ 30వ మహాసభలను నాగపట్నం లో నిర్వహించుకుంటున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం. దేశ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయి. మహాసభలో చర్చల అనంతరం తీసుకుపోయే భవిష్యత్తు కార్యచరణ, దేశ రైతాంగానికి మార్గదర్శకం కానున్నది. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం.







ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ పద్మ, ఉపాధ్యక్షులు ప్రభు లింగం, సహాయ కార్యదర్శి సంధ్య, కోశాధికారి నరేంద్ర ప్రసాద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, స్వరూప, మేడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, రైస్ సంగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎం.డి.సయ్యద్, లింగ నాయక్, జిల్లా యాదగిరి, అంజనపల్లి రామలింగం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వల్లంపట్ల వెంకన్న, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ, మద్దిరాల వెంకట్ రెడ్డి, శాంతాబాయి, దాసర్ల దుర్గమ్మ, షమీం, అంజమ్మ, రాములమ్మ, శ్రీనివాసరాజు, దాసు, డ్రైవర్ జమీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఐదు ఉత్తమ.......

# మొక్కజొన్న హైబ్రిడ్ రకాలు విడుదల

### పీజేటీఏయూ వీసీ అల్దాస్ జానయ్య

**రంగారెడీ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13, (క్విక్ టుడే న్యూస్) :**

ఇటీవల భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు లో నిర్వహించిన అఖిల భారత మొక్కజొన్న పరిశోధన సమన్వయ సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇటీవల రూపొందించిన ఐదు ఉత్తమమైన మొక్కజొన్న హైబ్రిడ్ రకాలను విడుదల చేసినట్టు విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా విడుదలైన హైబ్రిడ్ రకాలు దక్కన్ హైబ్రిడ్ మక్కా 144, డీహెచ్ఎం 182, డీహెచ్ఎం.193, డీహెచ్ఎం.206,డీహెచ్ఎం 218 లతో కలిపి పీజేటిఏయూ నుంచి మొత్తం 24 మొక్కజొన్న హైబ్రిడ్ రకాలు విడుదల అయినట్టు తెలిపారు. ఇందులో డీహెచ్ఎం 144 (తెలంగాణ మక్క - 6) రకంలో అధిక పిండి పదార్థాలు ఉండటం వలన ఇథనాల్ ఉత్పత్తికి బాగా అనుకూలంగా ఉంటుందన్నారు. అదే విధంగా డీహెచ్ఎం 206 (తెలంగాణ మక్క - 3) మెట్ట సాగుకు అనుకూలమైనదని, ఎండు తెగులును సమర్థ వంతంగా తట్టుకుంటుందని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం రైతాంగానికి అందుబాటులో ఉన్న వివిధ మొక్కజొన్న వంగడాలతో పోల్చిస్తే డీహెచ్ఎం అన్ని విధాలుగా మేలైందని పరిశోధనలో తేలింది. కాబట్టి ఈ సదవకాశాన్ని భవిష్యత్తులో రైతాంగం వినియోగించు కోవలసిందిగా విశ్వవిద్యాలయ అధికారులు కోరుతున్నారు. 16 పంట రకాలకు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటిత రకాలుగా గుర్తింపుఇటీవల పీజేటిఏయూ విడుదల చేసిన 16 వివిధ పంటల రకాలకు కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖలో జరిగిన సమీక్ష సమావేశంలో అధికారిక ప్రకటిత రకాలుగా (నోటిఫైడ్ వైరైటీస్) గుర్తిస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ పంట రకాలను కేంద్ర ప్రభుత్వ



వ్యవసాయ మంత్రిత్వ శాఖ ద్వారా విత్తనోత్పత్తి ప్రణాళికలు రూపొందించి ఈ రకాలను రైతాంగానికి అందుబాటులోకి తెచ్చేందుకు సహకరిస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ విత్తన సంస్థలు ఈ రకాల మూల విత్తన సరఫరా కోసం విశ్వవిద్యాలయాన్ని సంప్రదించాలని వర్శిటీ అధికారులు సూచించారు.

## సమతా సూర్యుని జన్మదినం సకల జనులకు పర్వదినం



మాదుగులపల్లి, ఏప్రిల్ 13 (క్విక్ టుడే న్యూస్)
సమతా సూర్యుని జన్మదినం సకల జనుల కు పర్వదినం, భారత రాజ్యాంగ రూపశిల్పి, కుల నిర్మూలనకోసం, దళిత జనుల అభ్యున్నతి కోసం బాటలు వేసిన క్రాంతి దర్శి... ప్రజలలో చైతన్యం కోసం బహిస్కృత భారత్, మూక్ నాయక్ వంటి పత్రిక లను నడిపిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను మండల (ఎమ్ జె ఎఫ్) మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహినాచాలని కోరిన ఎమ్.జె.ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు చిట్యాల సురేందర్.

## హెల్ప్స్ సొసైటీ వ్యవస్థాపకురాలికి ఘనంగా సన్మానం




అచ్చంపేట, ఏప్రిల్ 13,(క్విక్ టు డే న్యూస్):నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటమండలం లింగోటం గ్రామానికి చెందిన గాలిమూడి .పద్మావతికిం వీంద్రభారతిలో బంగారు నంది అవార్డుతోస న్మానించారు.గాలిముడి.పద్మావతి గతంలో మహిళల కు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని,హ్యూమన్ రైట్స్ కమిషన్ నాగర్ కర్నూల్ జిల్లాఅధ్యక్షురాలిగా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేశారని వారు చేసిన సమాజ సేవను గుర్తించి అంబేద్కర్ జయంతిసందర్భంగా జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆది వారంరవీంద్రభా రతిలోబంగారునందితో అవార్డు నుబహుమతిచేసి ఘనంగాశాలువాలతోసన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆమె మహిళలకు పిలుపునిచ్చారుకుటుంబసభ్యులు,సంతోషాన్ని వ్యక్తం చేశారు.తమగ్రామస్తురాలి కి ఈ విధమైన గొప్ప సన్మానంజరగడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మస్జీద్ ఏ రహ్మతీయ నూతన మస్జీద్ కమిటీ



**కేసముద్రం, ఏప్రిల్ 13 (క్విక్ టుడే న్యూస్) .**
అదేక్షలు. షేక్ నాగుల్ పాషా పాధక్షలు. షేక్ తాజ్ బాబా కార్య దర్శి. మొహ మ్మద్ యాసీన్ కోశాధికారి. షేక్ ఆశిద్ పాషా సహాయ కార్యదర్శి. షేక్ యాకుబ్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.

## వివాహిత అదృశ్యం.. కేసు నమోదు



**శివ్వంపేట ఏప్రిల్ 13 (క్విక్ టు డే న్యూస్)**
ఇంటి నుంచి వెళ్లిన ఒక వివాహిత కనిపించకుండా పోయిన ఘటన శివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని సికింద్లపూర్ చెందిన శ్యామల శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది. ఎక్కడ వెతికిన ఆచూకీ లభించకపోవడంతో భర్త సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాఫ్ట్‌వేర్ కోడ్‌లన్నింటినీ రాసేస్తున్నది..




**హైదరాబాద్, ఏప్రిల్ 12 (క్విక్ టుడే న్యూస్):**
మనిషి ఎనిమిది గంటలు పనిచేస్తే.. ఏఐ (కృత్రిమ మేధ) నిర్విరామంగా పనిచేసే సామర్థ్యం కలిగి ఉన్నది. దీంతో ఆయా రంగాల్లో ఏఐ ప్రాధాన్యత, వాడకం అనూహ్యంగా పెరిగిపోయింది. ఈ క్రమంలో కృత్రిమ మేధ సాంకేతిక వినియోగం వల్ల ఫలితాలు ఎలా ఉంటాయనే చర్చ ఆయా వర్గాల్లో నెలకొన్నది.ఇంజినీరింగ్ విద్య, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లపై ఏఐ ప్రభావం పడనున్నట్టు నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల అవసరం భారీగా తగ్గొచ్చని ఓపెన్ ఏఐ సీఈవో ఆల్ట్‌మన్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సగానికిపైగా టెక్ కంపెనీల్లో ఏఐ కోడింగ్‌ను రాస్తున్నదని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ ఉద్యోగాల అవసరం తగ్గుతుందని అన్నారు. ఒక్క ఏడాదిలో సాఫ్ట్‌వేర్ కోడ్‌లన్నింటినీ ఏఐ రాయగలదని ఆంథ్రోపిక్ సీఈవో డారియో అమోడై చెప్పారు.సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను తప్పించొచ్చుఏఐ వినియోగంతో రాబోయే 18 నెలల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను పక్కకు తప్పించొచ్చు అని అమెరికాకు చెందిన సోషల్ క్యాపిటల్ సీఈవో పలిహపితియా అభిప్రాయపడ్డారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల భవిష్యత్తు ప్రమాదంలో ఉందని ఆయన హెచ్చరించారు. ఇంజనీర్ పాత్ర కనుమరుగు కానుందని అన్నారు.

# ఘనంగా పామ్ సండే పండుగ

### హుజూర్ నగర్ లో భారీ ఊరేగింపు
### వేడుకలో పెద్దఎత్తున పాల్గొన్న క్రైస్తవులు

హుజూర్ నగర్, ఏప్రిల్ 13, క్విక్ టుడే న్యూస్ : హుజూర్ నగర్ పట్టణం శ్రీనగర్ కాలనీ షాలోమ్ చర్చి లో పామ్ సండే పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. వేడుకలో పాల్గొనేందుకు ఏసు క్రీస్తు విశ్వాసులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పండుగను పురస్కరించుకుని యవ్వనస్తులు చర్చిని మట్టలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా చర్చి సభ్యులందరు పట్టణంలోని





వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చి లో పాస్టర్, సీఎస్ఐ సాగర్ గ్రూప్ చైర్మన్ రెవ. జి జె కాంతారావు పామ్ సండే పండుగ విశిష్టత, బైబిల్ సందేశాన్ని భక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ షాలోమ్ చర్చి పాస్ట్రేట్ సెక్రటరీ డాక్టర్ పి.డానియేల్, ట్రెజరర్ ఎన్ స్వాతి, గ్రూప్ చైర్మన్ అమ్మగారు వరకుమారి అలాగే విశ్వాసులు పాల్గొన్నారు.

## అంతరాలు లేని....

# విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యం

### యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య.
### ప్రాథమిక పాఠశాలలో ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం.

**తొర్రూరు ఏప్రిల్ 13(క్విక్ టుడే న్యూస్)**
అంతరాలు లేని విద్యను అందించడమే యుటిఎఫ్ లక్ష్యమని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా కోశాధికారి నాగమల్లయ్య లు అన్నారు. ఆదివారం స్థానిక




పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకురాలు కొండ బత్తుల రాధాదేవి యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మురళి కృష్ణ, నాగమల్లయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రాంతాలు యాజమాన్యాలు క్యాడర్లు మతాలు కులాలు అతీతంగా ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే చారిత్రక నేపథ్యంలో ఆవిర్భవించి మహనీయుల త్యాగాల వారసత్వంలో ప్రభుత్వ విద్య అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించిందన్నారు. సమాజంలో అంతరాలు లేని విద్యను అందించడం కోసం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చైతన్య కార్యదర్శులు రాయలు ,వనజ, సుల్తానా బేగం, మౌనిక, మమత, స్రవంతి, పల్లవి, యమునా, వెంకటేశ్వర్లు, వంశీ, రజనీకాంత్, రంజిత్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టుకు కారణాలు తెలపడం తప్పనిసరి

### ఉల్లంఘిస్తే అదే బెయిల్‌కు ఆధారం
### అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు

**ప్రయాగ్‌రాజ్, ఏప్రిల్ 12(క్విక్ టుడే న్యూస్) :**
రాజ్యాంగంలోని 22(1) అధికరణ ప్రకారం అరెస్టు చేసిన సమయంలో నిందితుడికి అందుకు గల కారణాలు తెలపడం తప్పనిసరని అలహాబాద్ హైకోర్టు ఇటీవల ఓ తీర్పులో స్పష్టం చేసింది. బెయిల్ ఇవ్వడానికి చట్టపరమైన ఆభ్యంతరాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ ఉల్లంఘనే బెయిల్ మంజూరుకు ప్రధాన కారణంగా నిలుస్తుందని తెలిపింది. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాంపూర్ మెజిస్ట్రేట్ నిరుడు డిసెంబర్‌లో ఇచ్చిన ఉత్తర్వును పక్కనపెట్టిన హైకోర్టు తనను అరెస్టు చేయడానికి కారణాలు ఏమిటో తనకు తెలియచేయలేదన్న పిటిషనర్ వాదనను ప్రధానంగా ప్రస్తావించింది. మంజీత్ సింగ్ అనే వ్యక్తిపై 2024 ఫిబ్రవరి 15న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. డిసెంబర్ 26న పిటిషనర్‌ను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ప్రింటెడ్ రిమాండ్ ద్వారా నిందితుడిని జుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.అరెస్టుకు గల కారణాలను తెలియచేయకుండా తనను జుడిషియల్ రిమాండుకు పంపించారని మంజీత్ సింగ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ మహేష్ చంద్ర త్రిపాఠి, జస్టిస్ ప్రశాంత్ కుమార్‌తో కూడిన




ధర్మాసనం మెజిస్ట్రేట్ ఉత్తర్వులను తప్పు పట్టింది. అరెస్టుకు గల కారణాలను తెలియచేయడం రాజ్యాంగంలోని 22(1) అధికరణ కింద తప్పనిసరని తెలిపింది.నిందితుడిని రిమాండ్‌కు తరలించే ముందు ఆ వ్యక్తికి గల రక్షణలను నిర్ధారించుకోవాల్సిన బాధ్యత మెజిస్ట్రేట్‌కు ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. 22(1) అధికరణ ఉల్లంఘన జరిగినట్లు తేలినపుడు తక్షణమే నిందితుడి విడుదలకు ఆదేశాలు జారీ చేయాల్సిన బాధ్యత కోర్టుకు ఉందని తెలిపింది. బెయిల్ మంజూరు చేసేందుకు చట్టపరమైన ఆంక్షలు ఉన్నప్పటికీ 22(1) అధికరణ ఉల్లంఘనే బెయిల్ మంజూరుకు ప్రధాన ఆధారంగా చూడాలని ధర్మాసనం పేర్కొంది. అరెస్టు అయిన వ్యక్తులకు అర్థమయ్యే రీతిలో ఎందుకు అరెస్టు చేస్తున్నామో లిఖితపూర్వకంగా సమాచారం అందచేయాల్సిన తప్పనిసరి బాధ్యత పోలీసులకు ఉంటుందని చెప్పింది.ఈ కేసులో పిటిషనర్‌కు బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 47 కింద తన అరెస్టుకు గల కారణాలను అందచేయలేదని, కారణాలు లేని అరెస్టు మెమోను మాత్రం అందచేశారని కోర్టు తెలిపింది. అరెస్టు చేసిన వ్యక్తిని జుడిషియల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినపుడు 22(1) అధికరణ కింద నిబంధనలు పాటించారో లేదో నిర్ధారించుకోవాల్సిన బాధ్యత మెజిస్ట్రేట్‌కు ఉంటుందని, దాని ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకున్న వెంటనే నిందితుడిని విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపింది. ఇతర బెయిల్ నిబంధనలు ఎలా ఉన్నప్పటికీ ఇదే బెయిల్ మంజూరుకు ప్రధాన ఆధారంగా మారుతుందని హైకోర్టు వివరించింది. 2024 డిసెంబర్ 26న మెజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులను పక్కనపెడుతూ ఏప్రిల్ 9న తీర్పు ఇచ్చిన హైకోర్టు, పిటిషనర్ అరెస్టును కొట్టివేసింది.